

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

25 జులై 2025 పేజీలు : 08 శుక్రవారం




# ప్రజల్లో తిరుగుబాటు తప్పదు

- వైసీపీ నేతలను లక్ష్యంగా చేసుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారు
- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరిక

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై పెడుతున్న అక్రమ కేసులుతో కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని ఎమ్మెల్సీ పర్వతిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విమర్శించారు. గురువారం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ.. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచక పాలన సాగిస్తోందని ఆరోపించారు. ప్రజా సమస్యలను ప్రశ్నించాల్సిన మీడియా కూటమి ప్రభుత్వానికి వంత పాడుతూ ప్రజాస్వామ్యానికి సంకెళ్లు వేస్తుందని మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై ఏదో ఒక అక్రమ కేసు బనాయించి జైల్లో పెడుతున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్సిపి నేతలపై మద్యం, మైనింగ్ ఇలా ఏవేవో కేసులు పెట్టి వైఎస్ ఆర్సిపిని అణచివేయాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. డిస్లరిలు ఏర్పాటు చేసింది, మద్యం బ్రాండ్లు తీసుకొచ్చింది చంద్రబాబు కాదా అని ప్రశ్నిం చారు. కూటమి ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయించడమే ధ్యేయంగా పనిచేయడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే విషయంలో కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి కరువైందన్నారు. మాజీ మంత్రి ప్రసన్న కుమార్‌రెడ్డి కినోటీసులు ఇచ్చిన పోలీసులు ఇల్లు ధ్వంసంపై వారిచ్చిన ఫిర్యాదులో గుర్తు తెలియని వ్యక్తుల మూలంగానే ఇల్లు ధ్వంసమైందని ఎఫ్ఐఆర్ నమోదు చేయడం విడ్డూరమన్నారు. రాబోయే రోజుల్లో ఇదేవిధంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తే తగిన మూల్యంచెల్లించుకోక తప్పదని

>> 2లో..



2 లో



# దగదర్తి ఎయిర్‌పోర్టు ప్రస్తుత స్థితి ఏంటి?

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరులోని దగదర్తి ఎయిర్‌పోర్ట్ ప్రస్తుత స్థితి ఏమిటో తెలియజేయాలని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కేంద్ర విమానయాన శాఖను కోరారు. గురువారం లోక్ సభలో ఈ మేరకు జాతీయ విమానాశ్రయాల అభివృద్ధి ప్రణాళిక అంశంపై పలు ప్రశ్నలు వేశారు. 2047 నాటికి విమానాశ్రయాల సంఖ్యను 300కు చేయాలనే ప్రభుత్వ ప్రణాళిక వివరాలు ఆరా తీశారు. రాష్ట్రాల వారీగా దేశంలోని ఎయిర్‌స్ట్రిప్‌ల వివరాలు, వాటిని విమానాశ్రయాలుగా అభివృద్ధి చేయడానికి తగిన ప్రణాళికలు, 2047 సంవత్సరానికి ప్రయాణీకుల రద్దీ, వంటి అంశాలపై ప్రశ్నించారు. దేశీయ, అంతర్జాతీయ రంగాల మధ్య అంచనా వేసిన ప్రయాణీకుల ట్రాఫిక్ డేటా విభజన వివరాలు, అంతర్జాతీయ హబ్‌గా దేశంలో ఏదైనా విమానాశ్రయాన్ని ఎంపిక చేశారా అని ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహెూల్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశంలో కొత్త గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం (జిఓఐ) 2008లో గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల (జిఎఫ్ఎ) విధానాన్ని రూపొందించిందన్నారు. దీని ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సహా ఏదైనా విమానాశ్రయ డెవలపర్ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేయాలను కుంటే, వారు తగిన స్థలాన్ని గుర్తించి, విమానాశ్రయ నిర్మాణం కోసం ప్రీ-ఫీజిబిలిటీ స్టడీని నిర్వహించి, కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లా దగదర్తి వద్ద గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం నిర్మాణానికి ఇన్ ప్రిన్సిపల్ విధానంలో 2016లో కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, ఇందుకు సంబంధించి

-మిగతా 2లో

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**సుపరిపాలనలో తొలి అడుగులో.. సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడి**



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :**

రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడించారు. పొదలకూరులోని పార్లపల్లిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన తన సతీమణి సోమిరెడ్డి శృతితో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే

-మిగతా 2లో

## నేటి నుంచి కేంద్ర బృందం పర్యటన

## నేడు మంత్రి కొలుసు పార్థసారథి పర్యటన



**నెల్లూరు రూరల్, ఉదయగిరి, కందుకూరు నియోజకవర్గాల్లో పర్యటించనున్న మంత్రి**

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర గృహ నిర్మాణ, ఐఅండ్‌పిఆర్ మంత్రి కొలుసు పార్థసారథి జిల్లా పర్యటన ఖరారైంది. ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు నెల్లూరు రూరల్ మండల పరిధిలోని 17వ డివిజన్ వడ్డిపాలెంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొంటారు. అనంతరం 12.30 గంటలకు ఉదయగిరి నియోజకవర్గం వింజమూరులోని యాదవ బజార్లో స్థానిక ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌తో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 4.30 గంటలకు కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం భీమవరం గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి పార్థసారథి పాల్గొంటారు. అనంతరం విజయవాడకు బయలుదేరి వెళతారు.

## పరిశ్రమల ఏర్పాటుతో.. జిల్లా మరింత అభివృద్ధి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

పరిశ్రమలు ఏర్పాటుతో జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అవుతుందని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ మీటింగ్ జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో సింగిల్ డెస్క్ పోర్టల్ కింద 1700 దరఖాస్తులు రాగా అందులో 1616 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, 20 దరఖాస్తులు తిరస్కరించగా 64 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. రిజెక్ట్ అయిన దరఖాస్తులకు

-మిగతా 6లో

## నేటి నుంచి కేంద్ర బృందం పర్యటన



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జాతీయస్థాయి పర్యవేక్షణ బృందం నేటి నుంచి పర్యటించనుంది. ఈ మేరకు గురువారం కలెక్టరు ఛాంబర్‌లో కలెక్టర్ ఆనంద్‌ను బృంద సభ్యులు డాక్టర్ ప్రశాంత్ కుమార్, డాక్టర్ మణికందన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ ఆనంద్ సమావేశం నిర్వహించి న్యూఢిల్లీ నుంచి విచ్చేసిన బృంద సభ్యుల జిల్లా పర్యటనలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంక్షేమ పథకాలను సభ్యులకు వివరించాలని సూచించారు. ఉపాధి హామీ, సామాజిక పింఛన్లు, గృహ నిర్మాణం మొదలైన పథకాల అమలు తీరును ఈ బృంద సభ్యులు పరిశీలించి కేంద్ర ప్రభుత్వానికి నివేదించనున్నారు. వచ్చేనెల 2వ తేదీ వరకు జిల్లాలో సభ్యులు పర్యటించనున్నారు. సమావేశంలో డ్వామా పిడి గంగాభవాని, జడ్పీ సీఈవో మోహన్‌రావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

*(మొదటి పేజీ తరువాయి)*

గ్రామానికి కావలసిన పనులు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వృద్ధులకు రూ. 4వేలు చొప్పున పెన్షన్లు అందజేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ లో భాగంగా దీపం పథకం అమలవుతోందని, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం నిధులు కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు జమచేయనున్నట్లు వివరించారు. రాష్ట్రంలోని మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. మిగిలిన సంక్షేమ పథకాలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందన్నారు. పార్లపల్లి గ్రామానికి విచ్చేసిన సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దంపతులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, మండల తెలుగు యువత అధ్యక్షుడు వెన్నపూస రాజశేఖర్ రెడ్డి, పార్లపల్లి గ్రామ సర్పంచ్ గూడూరు ప్రసన్న, ఉపసర్పంచ్ అన్నలూరు చెన్నకృష్ణమ నాయుడు, టీడీపీ నాయకులు గూడూరు శ్రీనివాసులు, కాకులూరు రమేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంపులూరు అరుణ, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, కలిచేటి శ్రీనివాసులు రెడ్డి, బాలిరెడ్డి హనుమారెడ్డి, రావుల శ్రీనివాసులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### నెల్లూరు దగదర్తి ఎయిర్‌పోర్ట్

## ప్రస్తుత స్థితి ఏంటి ?

*(మొదటి పేజీ తరువాయి)*

ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్, నెల్లూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య 2018లో రాయితీ ఒప్పందం కూడా అయిందన్నారు. ఆ తర్వాత దీనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రద్దు చేసినట్లు చెప్పారు. రీజినల్ ఎయిర్ కనెక్టివిటీని మెరుగుపరచడం, సాధారణ ప్రజలకు విమాన ప్రయాణాన్ని అందించడం కోసం అక్టోబర్ 21, 2016న ప్రాంతీయ కనెక్టివిటీ పథకం (ఆర్‌సీఎస్) – యూడీఏఎన్‌ను ప్రారంభించామన్నారు. దీనికోసం 25 నీటి విమానాశ్రయాలు, 64 హెలిప్యాడ్‌లతో సహా 215 ఆర్‌సీఎస్ విమానాశ్రయాలను గుర్తించినట్లు వివరించారు. దేశవ్యాప్తంగా 92 సేవలు అందించని విమానాశ్రయాలు (15 హెలిపోర్ట్‌లు అండ్ 2 నీటి విమానాశ్రయాలతో సహా) కార్యాచరణలోకి వచ్చాయన్నారు. సేవలు అందించబడని విమానాశ్రయాలు, హెలిపోర్ట్‌లు, నీటి విమానాశ్రయాలను రూ.4500 కోట్లతో అభివృద్ధి చేసేందుకు భారత ప్రభుత్వం ఆమోదించిందని, అదనంగా, ఫేజ్–2లో మరో 50 విమానాశ్రయాలను పునరుద్ధరించడానికి రూ.1000 కోట్లకు ఆమోదం తెలిపిందన్నారు. ఇప్పటివరకు రూ.4604 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ పథకం కింద 3.14 లక్షల ఆర్‌సీఎస్ విమానాలను అనుసంధానించడం ద్వారా 153.59 లక్షలకు పైగా ప్రయాణికులు ప్రయోజనం పొందారని చెప్పారు. భారతీయ విమానాశ్రయాలు కలిసి 2046–47 నాటికి 3000 మిలియన్ల మంది ప్రయాణీకులలో 300 మిలియన్ల అంతర్జాతీయ ప్రయాణీకులను, 2700 మిలియన్ల దేశీయ ప్రయాణీకులకు సేవలు అందించగలవని అంచనా వేసినట్లు చెప్పారు. దేశంలోని ఏ విమానాశ్రయాన్ని అంతర్జాతీయ కేంద్రంగా ప్రత్యేకంగా నియమించలేదని పేర్కొన్నారు.

## ప్రజల్లో తిరుగుబాటు తప్పదు




*(మొదటి పేజీ తరువాయి)*

హెచ్చరించారు. ఆనం విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ పరిపాలనను గాలికి వదిలేసిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ప్రశ్నించిన ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నంలో భాగమే ఈ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఐదు నిమిషాలు ధ్వజమెత్తారు. వైస్సార్సీపీ నేతలపై ఏదో ఒక కేసు పెట్టి విచారణ పేరుతో పిలిచి వారిని ఉన్నపలంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఇలా అక్రమ అరెస్టులతో వైఎస్ఆర్సిపి నేతలను జైల్లో పెట్టి కేసు మీద కేసు బనాయిస్తూ పీటీ వారింట్లు జారీ చేసి బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. నెల్లూరులో కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూడా ఇదేవిధంగా అరెస్టు చేసి కేసు మీద కేసు పెట్టుకుంటూ 11 కేసులు పెట్టి వేధించడం దుర్మార్గమన్నారు. ఏం సాధించాలని తెలుగుదేశం పార్టీ ఈ విధంగా వ్యవహరిస్తుందో అర్థం కావడం లేదన్నారు. తెలుగుదేశం పార్టీ ఇదే రీతిలో వ్యవహరిస్తే ఆ పార్టీకి బుద్ధి చెప్పే రోజు దగ్గర్లో ఉందని హెచ్చరించారు. ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లాలో కాకాణి గోవర్ధన్ రెడ్డిపై మోపిన అక్రమ మైనింగ్ కేసుతో జిల్లాలో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఇలా అనేక పదవుల్లో పనిచేసి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న కాకాని గోవర్ధన్ రెడ్డిని ఈ విధంగా అరెస్టు చేయడంతో జిల్లా ప్రజలు ఒక్కసారిగా విస్తుపోయారని అన్నారు. ఇలానే నాలుగు ఐదు రోజుల కిందట ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డిని కూడా కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కూటమి ప్రభుత్వం మద్యం కేసంటు అరెస్టు చేసిందని మండిపడ్డారు. చిత్తూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటలా ఉన్న పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఏదో విధంగా ఇరుకున పెట్టాలని లక్ష్యంతో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి అక్రమ అరెస్టు జరిగిందన్నారు. ఈ రాష్ట్రంలో అలివికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న నేతలే టార్గెట్‌గా చేసి.. అక్రమ అరెస్టుల పర్వం కొనసాగుతుందని ధ్వజమెత్తారు. ఇదే వైఖరి అవలంబిస్తే కూటమి ప్రభుత్వంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. మరోపక్క నెల్లూరులో తాజాగా వైసీపీ నేత బిరదవోలు శ్రీకాంత్ రెడ్డిని. మైనింగ్ కేసులో అక్రమ అరెస్టు చేసి అతన్ని బెదిరించి.. బలవంతపు స్టేట్మెంట్ తీసుకొని.. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పేరును కూడా ఈ కేసులో చేర్చారని అన్నారు. పోలీసులు రాసిన స్టేట్మెంట్‌పై బలవంతంగా సంతకం చేయించారని శ్రీకాంత్ రెడ్డి జడ్జి ముందు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇలా కూటమినేతల డైరెక్షన్లో పోలీసులు పనిచేస్తూ వారిచ్చిన స్క్రిప్ట్‌ను అమలు చేస్తు పోలీసులు ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారన్నారు. ఈ కేసులో మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ నిర్దోషిగా బయటపడతారన్న నమ్మకం తమకుందన్నారు.

ఇలా వైఎస్ఆర్ సీపీకి అండగా నిలిచిన ప్రతి ఒక్కరిని అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం ఇప్పటికే.. కార్యాచరణ రూపొందించి అమలు చేస్తుందన్నారు. అరెస్టుల పర్వం ఒకసారి గమనిస్తే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ప్రారంభించి ప్రభుత్వ అధికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, సీతారామాంజనేయులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, కాకాని గోవర్ధన్ రెడ్డి, వల్లభనేని వంశీ, నందిగం సురేష్, పోసాని కృష్ణ మురళి ఇలా ఎందరినో ఇప్పటికే కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేసిందని మండిపడ్డారు.రాబోయే రోజుల్లో వైఎస్ఆర్సిపి నేతలు మాజీ మంత్రి విడుదల రజిని, రోజా, కొడాలి నాని, పేర్ని నాని, అనిల్ కుమార్ యాదవ్, ప్రసన్న కుమార్ రెడ్డి, రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి.. వీరందరినీ కూడా అరెస్టు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఈ అరెస్టులు చూస్తుంటే రాజకీయాల్లోకి మంచి చేయాలని వచ్చి ప్రజల పక్షాన పోరాడితే ఈ అక్రమ అరెస్టులు సర్వసాధారణమా.. అనే భావన ప్రజల్లో కలగక మానదన్నారు.మన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలోనూ ఇప్పటి వరకు ఇలాంటి పరిస్థితులు తలెత్తలేదన్నారు. ప్రజల పక్షాన పోరాడితే జైల్లో పెట్టడం చూస్తుంటే కూటమి ప్రభుత్వ పాలన ఎమర్జెన్సీని తలపిస్తుందన్నారు. ఈ రాష్ట్రంలో ప్రజలకు ఆదాయ వనరులు తగ్గిపోయి వ్యాపారస్తులకు వ్యాపారాలు సాగక ప్రజలు ఇబ్బంది పడుతుంటే కూటమి ప్రభుత్వం.పి4 విధానం అని కల్లబొల్లి కబుర్లు చెబుతుందన్నారు.

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని 13 ఏళ్ల కిందట లక్ష కోట్ల సంపాదన అని జైల్లో పెట్టి ఇప్పటివరకు ఆ కేసును నిరూపించలేకపోయారని అన్నారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వంతో చేతులు కలిపి చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డిని ఒకటిన్నర సంవత్సరం జైల్లో పెట్టించారని అన్నారు. అలాగే 2014 –2019లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని జైలుకు పంపించాలని చంద్రబాబు నాయుడు విశ్వ ప్రయత్నం చేశారని అది ఆయన వల్ల కాలేదన్నారు. ప్రజాదరణ కలిగిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజాక్షేత్రంలో అడ్డుకోలేకే చంద్రబాబు నాయుడు ఇలాంటి కుటిల రాజకీయాలను అవలంబిస్తున్నారని మండిపడ్డారు. ఒకటిన్నర సంవత్సరం జైలుకు పంపిన సరే ధైర్యంగా ప్రజల్లోకి వచ్చి ప్రజా నమ్మకాన్ని గెలుచుకొని ముఖ్యమంత్రి అయి సంక్షేమ, అభివృద్ధి ఫలాలను జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేరువ చేశారని కొనియాడారు. 2019 –24 మధ్య వైయస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడుపై ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు దిగలేదన్నారు. చంద్రబాబు నాయుడు పై కేసులు పెట్టాలంటే లిక్కర్, అమరావతి భూముల విషయంలో ఆయన అవలంబించిన విధానాలపై కేసులు నమోదు చేయచ్చన్నారు. అయితే కేవలం ఒక్క సాఫ్ట్ స్కిల్స్ విషయంలో జరిగిన కుంభకోణంలో మాత్రమే కేసు పెట్టడం జరిగిందన్నారు. మెరుగైన మద్యం పాలసీని తీసుకువచ్చి ఈ రాష్ట్రంలో మద్యం అమ్మకాలు తగ్గించాలని జగన్మోహన్ రెడ్డి పారదర్శకమైన మద్యం పాలసీని తీసుకువచ్చారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో 4 వేల మద్యం షాపులు ఉంటే వైయస్ఆర్సీపీ వచ్చిన తర్వాత వాటిని 2 వేలకు తగ్గించిందన్నారు.అలాగే ప్రభుత్వ మద్యం దుకాణాలు తీసుకువచ్చి ఉదయం 11 నుంచి రాత్రి 9 వరకు మాత్రమే మద్యం అమ్మకాలు జరిగేలా చర్యలు తీసుకుందన్నారు.

టిడిపి ప్రభుత్వంలో 44 వేల పర్మిట్ రూములు ఉంటే వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క పర్మిట్ రూమ్ కూడా లేకుండా చేయడం జరిగిందన్నారు. మద్యం అమ్మకాలపై వైసీపీ ప్రభుత్వం కేవలం క్యాష్ ట్రాన్సాక్షన్స్ మాత్రమే కాకుండా డిజిటల్ ట్రాన్సాక్షన్స్ కూడా జరిపిందన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మద్యం అమ్మకాల విషయంలో పారదర్శకత తో కూడిన పాలసీ తీసుకువస్తే అందులో కూడా అక్రమాలు జరిగాయంటూ 38 మంది వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయడం విడ్డూరమన్నారు. ఈరోజు ఇలా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మీద క్వార్జ్, కేసు, మద్యం కేసు ఎస్సీ ఎస్టీ కేసులంటూ అక్రమంగా నిర్బంధిస్తూ కూటమి ప్రభుత్వం రాక్షస పాలనకు తెర తీసిందన్నారు. అయితే ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గొంతులను అణచివేయాలని చూస్తే కూటమి ప్రభుత్వంపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. వైఎస్ఆర్సిపి నేతలపై అక్రమ కేసులు బనాయించిన వారికి పార్టీ అండగా ఉంటూ చట్టపరంగా పోరాడుతామని తెలిపారు.

# ప్రతీ విద్యాసంస్థలో రెడ్‌క్రాస్ శాఖలు ప్రారంభించాలి

## ప్రతీ విద్యార్థికి ప్రాధమిక చికిత్సపై శిక్షణ ఇవ్వాలి : ఆర్డీఓ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి డివిజన్‌లోని ప్రతీ ప్రభుత్వ, ప్రయివేట్ విద్యా సంస్థలలో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ శాఖలు ప్రారంభించాలని, ఆర్డీఓ, రెడ్‌క్రాస్ అధ్యక్షులు ఎం.సన్నీ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ఆర్డీఓ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్‌లోని హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, కళాశాల ప్రిన్సిపాల్‌లతో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్‌లపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రెడ్‌క్రాస్ ఉద్యమ స్థాపకులు సర్ జీన్ హెన్రీ డునాంట్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కావలి డివిజన్ ఉప విద్యాశాఖాధికారి జూనియర్ రెడ్‌క్రాస్ నోడల్ ఆఫీసర్ హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థికి ప్రాధమిక చికిత్స, సీపీఆర్ (గుండె కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు పునర్జీవం చేసే ప్రక్రియ) నేర్పించాలని, అందుకు కావలి రెడ్‌క్రాస్ సహకారం అందిస్తుందని అన్నారు.రెడ్ క్రాస్ రిసోర్స్ పర్సన్ యస్కె అబ్దుల్ కలాం జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ పనివిధానం, మార్గదర్శకాలపై పవర్ పాయింట్ ప్రదర్శనతో అవగాహన కల్పించారు. ఉపవిద్యాశాఖాధికారి ఎం.హరిప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే కొంతమంది దురవ్యసనాలకు, మత్తు పదార్ధాలకు బానిసలుగా మారి జీవితాలు కోల్పోతున్నారని, బాల్యంలోనే రెడ్‌క్రాస్ లాంటి మానవత, సేవ, ఆరోగ్య పరిరక్షణ, అంతర్జాతీయ స్నేహంలపై అవగాహన కల్పించే సంస్థలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ.రమేష్ రెడ్డి, కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు డాక్టర్ పి.శ్రీధర్, ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఇలింద్ర శ్రీవాణి, జనిగర్ల మనోహర్, జూనియర్ రెడ్‌క్రాస్ పర్యవేక్షకులు బెజవాడ ప్రసన్న కుమార్, కన్వీనర్లు గాదిరెడ్డిహరనాథ్, పి.సాయికుమార్, యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్ యన్ ప్రణీత్, రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ టి.రమ్య, మండల విద్యాశాఖాధికారి గోవిందయ్య, వివిధ కళాశాలలు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

### శ్రావణ మాసంలో మూడు లక్షల గృహప్రవేశాలు జరగాలనే..

# ముఖ్యమంత్రి సంకల్పాన్ని నెరవేర్చాలి : బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** తిరుపతి అర్బన్ హౌసింగ్ లేఔట్లను రోల్ మోడల్ కాలనీలుగా గుర్తించి రాష్ట్రంలో హౌసింగ్ అధికారులకు మెలకువలు నేర్పాలి. నెల్లూరు జిల్లాలో నిలిపి వేసిన గృహ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలని బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. అత్యంత వేగంగా గృహ నిర్మాణాలు పూర్తి చేస్తున్న తిరుపతి అర్బన్ లేఔట్లను రోల్ మోడల్‌గా తీసుకొని రాష్ట్రంలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖా మంత్రి పార్ధసారథికి బిజెపి నేత మిడతల రమేష్ లేక వ్రాశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రావణమాసంలో మూడు లక్షల గృహప్రవేశాల సంకల్పాన్ని అమలు చేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో 30వేల గృహప్రవేశాలు కూడా శ్రావణమాసంలో జరిగేటట్లు లేవు. తిరుపతి అర్బన్ ఐదు లే అవుట్లలో నాలుగు సంవత్సరాలలో 700 గృహాలు నిర్మించారు. ఈ లేఅవుట్లను ఆరు నెలలో 2100 గృహాలు నిర్మించి రికార్డు నెలకొల్పారు. కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించారు. ఆంధ్రప్రదేశ్లో కేవలం తిరుపతి అర్బన్‌లో మాత్రమే అత్యంత వేగవంతమైన గృహ నిర్మాణాల పథకం అమలు అవుతూ ఉంది. వేగంగా ఇల్లు నిర్మించే పరిజ్ఞానం రాష్ట్రంలో ఉన్న ఇంజనీర్లకు తెలియదు. అత్యంత వేగవంతంగా రికార్డు స్థాయిలో తిరుపతి అర్బన్ లో గృహ నిర్మాణాలు జరగడంతో హౌసింగ్ ఎండి శుక్రవారం అర్బన్ 5 లేఅవుట్లను పరిశీలించనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల హౌసింగ్ అధికారులకు తిరుపతి లేఅవుట్లలో వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి తీసుకురావాలని మంత్రికి లేఖలో విజ్ఞప్తి చేశారు. తిరుపతి అర్బన్ అధికారుల టెక్నాలజీని ఇతర జిల్లాలలో అమలు చేస్తే ఒక్క నెలలో ఆరు లక్షల గృహాలు నిర్మించవచ్చు. తిరుపతి అర్బన్ నిర్మాణాలను రోల్ మోడల్ గా తీసుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం శ్రావణ మాసంలో మూడు లక్షల గృహప్రవేశాలు చేయవచ్చు. ప్రధాని నరేంద్ర మోడీ అంత్యోదయ పథకం పేదలకు పక్కా గృహాల నిర్మాణలు పూర్తవుతాయి. నెల్లూరు జిల్లాలో గత ఏడాదిగా పక్కా గృహాల నిర్మాణాన్ని నిలిపివేసి ఉన్నారు. నెల్లూరు జిల్లాలో పేదల కల సాకారం అయ్యేందుకు గృహ నిర్మాణాలును తిరిగి ప్రారంభించాలని హౌసింగ్ మినిస్టర్ పార్ధసారథికి రమేష్ విజ్ఞప్తి చేశారు. అత్యంత వేగవంతమైన నిర్మాణాలతో రోల్ మోడల్‌గా ఉన్న తిరుపతి అర్బన్ 5 లేఔట్లలో ఎండి పరిశీలన తర్వాత హౌసింగ్ శాఖలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## మధ్య వర్తిత్వంతో పెండింగ్ కేసులు పరిష్కారం

● లోక్ అదాలత్ సభ్యులు మాలకొండ రెడ్డి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మధ్యవర్తిత్వం ద్వారా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను త్వరగా పరిష్కరించుకోవచ్చని లోకదాలత్, జిల్లా లోకదాలత్ మధ్యవర్తిత్వ కేంద్రసభ్యులు ఎం.మాలకొండ రెడ్డి తెలిపారు. కోర్టుల్లో అనేక కేసులు అనేక కారణాలతో ఏళ్ల తరబడి పేరుకు పోతున్నాయని వాటిని త్వరగా పరిష్కరించి కక్షిదారులకు సమయం నగదు వృధాను అరికట్టేందుకు ఈ మధ్యవర్తుత్వం కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కక్షిదారులు ఈ మధ్య వర్తత్వంపై అవగాహన పెంచుకొని సత్వర న్యాయం పొందటానికి ముందుకు రావాలని కోరారు

## శ్రీ గురప్ప స్వామి వార్షికోత్సవ వేడుకలు నేడు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు నడిమూరు నందు వేంచేసి యున్న శ్రీ గురప్ప స్వామి అంకాలమ్మ నాగవరపమ్మల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం జరగనున్నాయని ఆలయ నడిమూరు భక్త బృందం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామివారికి ఉదయాన్నే అభిషేక కార్యక్రమాది, ప్రత్యేక పూజా కార్యక్రమంలో నిర్వహించబ డుతాయని తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి కార్యక్రమాలలో భాగస్వాములై తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

## నేడు లాయర్స్ అసోసియేషన్ న్యాయవాదుల ధర్నా

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కోర్టులో ఉదయం 11 గంటలకు ధర్నా జరుగుతుందని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సీనియర్ న్యాయవాది అరిగెల నాగేంద్ర సాయి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రభుత్వం తక్షణం అమల్లోకి తేవాలని, వివిధ కోర్టులలో ఖాళీగా ఉన్న న్యాయమూర్తుల స్థానాలను భర్తీ చేయాలని, ప్రతి కోర్టులో ప్రత్యేక వేచి ఉండే గదులు మహిళలకు కేటాయించాలని, న్యాయవాదులకు రావాల్సిన డెత్ బెనిఫిట్స్ పైకాన్ని తక్షణ ప్రభుత్వం విడుదల చేయాలని, అర్హత గల న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, న్యాయవాదులకు ఇస్తున్న డెత్ బెనిఫిట్‌ను 6లక్షల నుంచి పది లక్షలకు బార్ కౌన్సిల్ పెంచాలని, తదితర డిమాండ్లతో న్యాయవాదులు జిల్లా కోర్టు ముంగిట ఉదయం 11 గంటలకు ధర్నా చేస్తారని ఆయన ప్రకటనలో తెలిపారు, న్యాయవాదులు అందరూ తప్పకుండా తమ కోర్కెల సాధనకై ధర్నా కార్య క్రమంలో పాల్గొనాలని ఐఏఎల్ నాయకుడు అరిగెల నాగేంద్ర సాయి పిలుపునిచ్చారు.

# కావలి ఆర్థిక నేరస్తుడు సుభాని షోలో !

## 90కోట్లు గాలి కృష్ణారెడ్డి మిగతా పాత్ర డీఎస్పీ, రూరల్ సీఐ జి.రాజేశ్వరరావు : మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి రామీరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటిగా నకిలీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సీట్ అధికారులు విచారణ చేసినప్పుడు కావలి మాజీ ఎమ్మెల్యేకి ముడుపులు ఇచ్చారు అనే అభియోగం పైన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డిని అరెస్టు చేస్తారు. అని ఒక రూమర్ తెలుగు దేశం పార్టీలో ఉంటున్న బట్రాజులుగా పిలవబడుతున్న వారు సోషల్ మీడియాలో, టీవీ ఛానల్‌లో ప్రసారాలు వచ్చాయని, దాన్ని బట్టి మాజీ ఎమ్మెల్యే అండర్ గ్రౌండ్‌కి వెళ్ళిపోయారు పారిపోయారని కొన్ని ఛానల్ లో కూడా రావడం జరిగింది. అయితే మాజీ ఎమ్మెల్యే దగదర్తిలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహించి రాత్రి కావలికి వచ్చి 11:30 గంటలకు బయలుదేరి బెంగళూరుకు వెళ్ళామని కొంతమంది మీడియా మిత్రులు ఫోన్ చేస్తే ఫోను లిఫ్ట్ చేయక పోవడం వల్ల అలా అనుకున్నామని చెప్పడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి తెలిపారు. అందుకనే బుధవారం సాయంకాలంకి కావలి రావడం జరిగిందని నేను ఎక్కడికి పారిపోలేదు ఒకవేళ నేను ఆ కేసులో ఉంటే సిట్ వారు చూసుకుంటారు. నాకు నోటీసులు ఇస్తారు కానీ ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేయడం కరెక్ట్ కాదని అందుకనే పాత్రికేయుల కొనసాగిస్తామని తెలిపారు. ముఖ్యంగా కావలి పట్టణంలో అనంత అసోసియేషన్ అను ఒక సంస్థను స్థాపించి దానికి సుభాని అనే వ్యక్తి, కొంతమంది కలసి ఈ సంస్థ లో సభ్యులుగా ఉన్నారు మొదటిగా కొంతమందిని షేర్ మార్కెట్లో శిక్షణ ఇస్తున్నట్లు స్థాపించారు అనంతరం లక్ష రూపాయలు కడితే దానికి 16శాతం ఎక్స్ట్రా ఇస్తామని చెప్పి ప్రజల్లోకి ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లడం అది చిన్నగా పెరిగి పెరిగి కావలి వరకే కాకుండా తెలంగాణ, కర్ణాటక పత్రికలో వచ్చిన సమాచారం మేరకు 800కోట్ల రూపాయల మార్కెట్ జరిగిందని, అలాగే దీనిలో ఎక్కువ పాత్రలు, పాత్రధారులు, కావలి చుట్టూ ప్రక్కల పోలీసులు వ్యవహరించారని, ఈ విషయంలో కావలి పట్టణ రూరల్ సీఐ జి.రాజేశ్వరరావు, డీఎస్పీ శ్రీధర్ పాత్రలు ఎక్కువగా ఉన్నాయని, ఈ విషయంలో మామూళ్ల దగ్గర విభేదాలు వచ్చి చిలికి చిలికి గాలి వాన మారిందని, అనంతరం ముందు గానే పత్రికల్లో ప్రచురించిన ప్రకారం పోలీసులు దీనిపై సమగ్ర విచారణ జరిపి ఉంటే ఇంతవరకు వచ్చేది కాదని, దీనిలో ఎక్కువ కట్టి మోసపోయిన వారు పేదవారు ఉన్నారని, వీరికి న్యాయం చేస్తానని కావలి ఎమ్మెల్యే గాలి కృష్ణారెడ్డి వాగ్దానం ఇచ్చాడని అనంతరం సుభానిని పట్టుకొని కొద్ది రోజులు ప్రైవేట్ లాడ్జిలో ఉంచి అనంతరం పోలీస్ గెస్ట్ హౌస్‌లో ఉంచడం వారికి రాచమర్యాదలు చేయడం వీటిపై పత్రికల్లో ప్రచురితమవడం ఈ



విషయంపై ఉన్నత అధికారులకు తెలియడంతో సుభానిని అరెస్టు చూపించి రిమాండ్‌కు తరలించారన్నారు. తను దగ్గర సుమారు 100కోట్ల రూపాయలను రికవరీ చేసినట్లు తెలిపారు. అందులో 90కోట్లను కావలి ఎమ్మెల్యే గాలి కృష్ణారెడ్డి, మిగతా పది కోట్లు పోలీసు పంచుకున్నట్లు తెలిపారని, ఎక్కువమంది పేదవారు ఆశకు పోయికట్టి ఇబ్బందులు పడ్డారని వారి గోష్ట తప్పకుండా తగులుద్దని చేతనైతే వారికి సహాయం చేయాలి కానీ అన్యాయం చేయకూడదని న్యాయం చేస్తానని చెప్పి, కాపు కాస్తానని చెప్పిన కావలి ఎమ్మెల్యే అన్యాయంగా ప్రవర్తించడం ఎంతవరకు సమంజసమన్నారు. పట్టణంలోని కొంతమంది బట్రాజులు చేరి సోషల్ మీడియాలో కొన్ని యూట్యూబ్‌లో నాపై పెడుతున్న వార్తలకు, పోలీసులు బెదిరించి నామీద కేసులు పెడతామంటున్న వారికి భయపడే ప్రసక్తే లేదని ఏది ఏమైనప్పటికీ మా ప్రభుత్వం రాగానే దీనిపై సిబిసిఐడి చేత విచారణ జరిపించి, దోషులపై ప్రత్యేక చర్య తీసుకుంటామని అలాగే శిలాఫలకాల ధ్వంసంపై చూపిన శ్రద్ధ శుభాని షోలో ఎందుకు చూపించలేకపోయారని, బాధితులకు ఎందుకు న్యాయం చేయలేకపోయారు అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయిందని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# గిరిజనలను చిన్న చూపు చూస్తే సహించం

- జిల్లా యానాది సంఘం అధ్యక్షుడు పెంచలయ్య
- గిరిజన పొలాల్లో చెట్లు తీపించిన వారిపై చర్యలు చేపట్టాలి



**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలం బాలాజీరావుపేట గ్రామానికి చెందిన ఇండ్ల పెద వెంకయ్య వారి కుటుంబసభ్యులకు ప్రభుత్వం ఇచ్చిన డి పట్టా భూమిలో నిమ్మచెట్లను అదే గ్రామానికి చెందిన సిద్ధి వెంకటేశ్వర్లు వారి కుటుంబసభ్యులు కలసి బలవంతంగా పొలంలో నాటిన నిమ్మచెట్లను తొలగించి పక్కనే ఉన్న బావిలో పడవేశారని జిల్లా యానాది సంఘం అధ్యక్షుడు కె. పెంచలయ్య తెలిపారు. పెంచలయ్య ఇండ్ల వెంకయ్య కుటుంబ సభ్యులు, మరికొంత మంది బాలాజీరావు పేట గిరిజనులతో కలసి కలువాయి తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం తహశీల్దార్ శ్యామ్ సుందర్ నీ కలసి సమస్యను డి పట్టాలు, పాస్ బుక్‌లు చూపించి మరి ప్రశ్నించాడు. తదుపరి కలువాయి పోలీసుస్టేషన్ నందు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నిమ్మచెట్లను బలవంతంగా తొలగించి, బోర్ నీ సైతం పగలగొట్టి, గిరిజనుల పొలాన్ని ఆక్రమిస్తున్న సిద్ధి వెంకటేశ్వర్లు వారి కుటుంబసభ్యుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# అపద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

## నియోజకవర్గం ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** అధికారంలోకి వచ్చేందుకు వందల సంఖ్యలో హామిలు ఇచ్చి ప్రస్తుతం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు అందరం కలిసి కట్టుగా పోరాడాలని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో సీతారామపురంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి రాజగోపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు క్షేత్ర స్థాయిలో వివరించాలని వైఎస్సార్సీపీ నాయకులు ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేందుకు జగన్ మోహన్‌రెడ్డి కంటే అధికంగా సంక్షేమాన్ని అందిస్తామని చెప్పి అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం హామిల అమలు చేయకుండా ప్రశ్నించిన నాయకులపై అక్రమంగా కేసులు పెడుతూ రెడ్‌బుక్ రాజ్యాం గాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చెప్పి ఆశపెట్టిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక వారిని ఉద్యోగాల నుంచి తొలగించారని, వారి ఉసురు తప్పక ఈ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. అలాగేదమహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత బస్సు అంటూ హామిలిచ్చి ప్రస్తుతం జిల్లా వరకే అంటున్నారని, అదే విధంగా ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటే సాక్షాత్తు మంత్రి అచ్చెన్న నాయుడు రాష్ట్రాన్ని అమ్మాలి అన్నట్లుగా మాట్లాడుతున్నారని, ఇవన్ని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి, జనసేన, టీడీపీ కూటమిగా ఏర్పడి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మీద ఎన్నికలకు వచ్చారని, వీరందరిని జగన్ మోహన్ రెడ్డి ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. గతంలో వారు మెనిఫెస్టో ప్రకటన సమయంలో కూడా బిజెపి నాయకులు దానిని ముట్టుకోలేదని, ఇవి అబద్ధపు హామిలన్న విషయం వారికి అప్పుడే తెలుసునన్నారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు కావడం లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి వివరిం చేందుకు ఈ రికాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిల న్నింటిని నెరవేర్చేలా ప్రజలతో కలిసి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలం దరూ సమిష్టిగా పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చింతంరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మండల ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి సుబ్బారెడ్డి, మండల జెడ్పిటిసి చెరుకుపల్లి రమణా రెడ్డి, మాజీ రాష్ట్ర డైరెక్టర్ పాలగిరి చిన్న అల్లూరు రాజు, పాణ్యం రమణయ్య, రామిశెట్టి తిరుపతయ్య, అయ్యవారిపల్లి సర్పంచ్ దుగ్గయ్య, పిడతల ఓబులేసు, తిరుపాలు, సతీష్, నాయకులు అలీ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు : ఎమ్మెల్యే రామకృష్ణ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలం అయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం 3:00 గంటలకు తురిమెర్ల గ్రామపంచాయతీలో గడపగడపకు 'సుపరిపాలనలో తొలి అడుగు' కరపత్రాలు ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో రవీంద్రబాబు, ఏపీవో సురేంద్రబాబు, మండల కూటమి నాయకులు, కారణం శ్రీనివాసులు నాయుడు, గిద్దలూరు శ్రీనివాసులు నాయుడు జెన్ని రమణయ్య, టిడిపి యూత్ నాయకులు ఇదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన, వచ్చిన ఉద్యోగులకు ఘన సన్మానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కాపురం సచివాలయం నుండి బదిలీ అయి ఇతర సచివాలయాల నుండి బదిలీపై బుక్కాపురం సచివాలయానికి వచ్చిన ఉద్యోగులకు గురువారం ఘన సన్మానం చేశారు. డి.మహేంద్ర ఏ కిస్తీపురం నుండి నందిపాడుకు షేక్ కాజమ్మ బుక్కాపురం సచివాలయం నుండి బుచ్చి సచివాలయానికి కే.హజరతయ్యా బుక్కాపురం సచివాలయం నుండి కలిగిరి మండలంవెలగపాడు సచివాలయానికి యువరాజ్ బుక్కాపురం నుండి కొండాపురం మండలం గరిమెన పెంట సచివాలయానికి డి.నరసింహులు బుక్కాపురం సచివాలయం నుండి ఏఎస్ పేట మండలం చౌట భీమవరం సచివాలయానికి బదిలీపై వెళ్లారు ఈ సచివాలయం నుండి బదిలీపై వెళ్లి వచ్చిన వారికి శాలువా పూలమాలను కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బుక్కాపురం సర్పంచ్ సిహెచ్ రసూల్ ఉపసర్పంచ్ కాటన్ రమణారెడ్డి నాయకులు పి.మాల్యాద్రి, ఏ.కిస్తీపురం సర్పంచ్ దాట్ల రమణారెడ్డి నీటి సంఘం అధ్యక్షులు వేమూరి దొరస్వామి నాయుడు టి.విజయ భాస్కర్ రెడ్డి, ఎస్.రాజగోపాల్ రెడ్డి, ఎం.మన్మధరావు ఉదయ్ కిరణ్ పద్మసేన బుక్కాపురం కార్యదర్శి ఎం.విజయమ్మలు ఉన్నారు.

### పరిసరాలను పరిచయం చేస్తూ..

# ఆటపాటలతో బోధన చేయాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పరిసరాలను పరిచయం చేస్తూ విద్యార్థులకు బోధన చేయాలని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి 1 షేక్ మస్తాన్ వలి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాసాయిపేట హరిజనవాడ, మాసాయిపేట మెయిన్, మాసాయిపేట ఉర్దూ పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలిస్తూ విద్యార్థులకు ఆటపాటలతో పరిసరాలను పరిచయం చేస్తూ బోధన చేయాలని మరియు బోధన విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సామర్థ్యాలను నైపుణ్యాలను వెలికితీసే విధంగా ఉండాలని తెలియజేశారు. ఫిక్టోరియల్ డిక్షనరీలు, లైబ్రరీ పుస్తకాలు ప్రతి రోజూ విద్యార్థులు ఉపయోగించే విధంగా చూడాలని తెలియజేశారు. పాఠశాల యొక్క అన్ని రికార్డులను పరిశీలిస్తూ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేటెడ్‌గా ఉంచాలని తెలియజేశారు. ప్రతిరోజు పాఠశాల అనంతరం అరగంట పాటు రీడింగ్ అవర్స్ నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు షేక్ అర్షియా బేగం పాల్గొన్నారు.

## గౌడ విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గడిచిన విద్యా సంవత్సరంలో పదవ తరగతి నందు 450 మార్కులకు పైబడి సాధించిన గౌడ విద్యార్థిని విద్యార్థులకు నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామిక సంఘం, గౌడ సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు ప్రోత్సాహక బహుమతులు పంపిణీ కార్యక్రమాన్ని ఈనెల 27వ తేదీన నెల్లూరు జిల్లా కేంద్రంగా టౌన్ హాల్ నందు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కోసూరు రాజశేఖర్ గౌడ్ గురువారం తెలిపారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తెలిపారు. గౌడ సామాజికవర్గంలో ఉన్నటువంటి విద్యార్థులను మరింతగా ప్రోత్సహించి ఉన్నత శిఖరాలు అందుకునే విధంగా ట్రస్ట్ పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు కుటుంబ సభ్యులకు కూడా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. గౌడ సామాజిక వర్గంలో అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు.

## పాఠశాల శుద్ధి జల కేంద్రానికి మరమ్మత్తులు

- ఎమ్మెల్యే సోమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థినీలు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల మినరల్ వాటర్ ప్లాంట్ మరమ్మత్తు పనులు గురువారం నిర్వహించారు. గత పది రోజులుగా ప్లాంట్ పనిచేయకపోవడంతో విద్యార్థులు త్రాగునీరుకు అవస్థలు పడగా ఈ సమస్యను ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి కళాశాల యాజమాన్యం తీసుకెళ్లింది. వెంటనే ఎమ్మెల్యే స్పందించి మరమ్మతు పనులకు చర్యలు తీసుకున్నారు. గ్రామపంచాయతీ ద్వారా యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించి ఆర్‌ఓ ప్లాంట్‌ను ఉపయోగం లోకి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ దగ్గర ఉండి పనులు చేయించారు. విద్యార్థులు ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణకు ప్రాధాన్యత కల్పించండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మౌలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు నగర సుందరీకరణకు కూడా ప్రాధాన్యత కల్పించాలని ఉద్యాన శాఖ, ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ వై.ఓ నందన్ సూచించారు. కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ బ్యూటిఫికేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎంకేవీ శ్రీనివాసులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని కమిషనర్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర వ్యాప్తంగా మొక్కలను నాటి వాటిని సంరక్షించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యాన శాఖతో కలిసి ఇంజనీరింగ్ విభాగం సమన్వయంగా విధులను నిర్వహిస్తున్నారని తెలిపారు. నగరవ్యాప్తంగా వీలున్న అన్ని ప్రాంతాలలో రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటడం, ట్రీ గార్డుల ద్వారా వాటిని సంరక్షించడం, డివైడర్ల మధ్యలో మొక్కలను సంరక్షించడం, ఫౌంటెన్ల పర్యవేక్షణ, పార్కుల నిర్వహణ, డ్రిప్ విధానం ద్వారా మొక్కలకు నీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యావరణ సంరక్షణ గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని కమిషనర్ సూచించారు. పట్టణ పురపాలక శాఖ మంత్రి



పి.నారాయణ, రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిల ఆలోచనల మేరకు నగరవ్యాప్తంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని పెంపొందించే సుందరీకరణ పనులను ప్రారంభించి, వాటి నిర్వహణను ప్రణాళికాబద్ధంగా చేపట్టనున్నామని కమిషనర్ ప్రకటించారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నరసింహారావు, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈలు రహంతు జానీ, డీఈ రఘు రామ్, ఏఈలు పాల్గొన్నారు.

# గ్రంథాలయోద్యమపిత అయ్యంకి వెంకటరమణయ్య జయంతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయోద్యమ పిత అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సందర్భంగా గురువారం నెల్లూరు రేబాల వారి వీధిలో గల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో అయ్యంకికి ఘన నివాళులు అర్పించారు. నెల్లూరు జిల్లా గ్రంథాలయ పునర్వికాస వేదిక కన్వీనర్ డా.టేకుమళ్ళ వెంకటప్పయ్య, అయ్యంకి చిత్రపటాన్ని కేంద్ర గ్రంథాలయానికి బహూకరించడం పట్ల గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా హర్షం వ్యక్తం చేశారు. కార్యదర్శి, గ్రంథాలయ సిబ్బంది ఆయనకు పుష్పమాలతో ఘన నివాళులర్పించారు. కుమార్ రాజా అయ్యంకిని సభకు పరిచయం చేశారు. అనంతరం నెల్లూరు జిల్లా గ్రంథాలయ పునర్వికాస వేదిక కన్వీనర్ డా.టేకుమళ్ళ వెంకటప్పయ్య ఈ సందర్భంగా అయ్యంకి పరిచయాన్ని, వారి ఘన సేవలను సభకు వివరిస్తూ, 1910లో బందరులో 'ఆంధ్ర సాహిత్య పత్రిక'ను స్థాపించి, గురజాడ, రాయప్రోలు, శ్రీశ్రీ రచనలను ప్రచురించి, ప్రజలను చైతన్యవంతం చేశారని, 1911లో విజయవాడలో రామమోహన గ్రంథాలయాన్ని అయ్యంకి వెంకటరమణయ్య స్థాపించారనీ, 1914లో విజయవాడ ఆంధ్రదేశ గ్రంథ భాండాగార ప్రతినిధులతో గ్రంథాలయ మహాసభలు నిర్వహించారని, 1915లో భారతదేశంలోని తొలి గ్రంథాలయ సంఘాన్ని ఏర్పాటు చేశారని తెలిపి, వరదలు వచ్చినప్పుడు దేవాలయాలలోకి దళితులకు ప్రవేశం ఉండని రోజుల్లో గ్రంథాలయలలో ప్రవేశం కల్పించి ఆదుకున్న మహనీయుడా యనని, గ్రంథాలయోద్యమ సేవకొరకే భూమ్మీద అవతరించిన పుణ్యమూర్తి అయ్యంకి వెంకటరమణయ్య అని ప్రస్తుతించారు. ఈ సభలో నెల్లూరు జిల్లా పునర్వికాస వేదిక సభ్యుడైన బొగ్గవరపు శ్రీమన్నారాయణ పాల్గొని ఆయన సేవలు చిరస్మరణీయన్నారు. సభలోని వారందరూ ఆయనను పుష్పాలతో ఘన నివాళినర్పించారు.

# సామాగ్రి రవాణాలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** భవన నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి, డెబ్రిస్ తదితర సామాగ్రి రవాణా సందర్భంలో లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు, ఎద్దుల బండ్ల నిర్వాహకులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకొని రోడ్లపై వాటిని వెదజల్లకుండా తరలించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక మన్సూర్ నగర్, రంగనాయకుల పేట, పినాకిని పార్కు, పెన్నా బ్యారేజీ తదితర ప్రాంతాలలో కమిషనర్ గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లపై ఇసుకను రవాణా చేస్తున్న ఎడ్లబండ్ల యజమానులను ఆపి కమిషనర్ మాట్లాడారు. రవాణా సమయంలో ఇసుక రోడ్లపై పడకుండా వాహనం నలువైపులా చెక్కలను, ఇసుక పైన పట్టాను కప్పుకోవాలని సూచించారు. ఇసుక, ఇతర సామాగ్రి రవాణా సమయంలో నిర్దేశించిన ప్రమాణాలను పాటించకుంటే జరిమానాలు విధిస్తామని కమిషనర్ వారిని హెచ్చరించారు. రానున్న వినాయక నిమజ్జనం ఉత్సవాన్ని పురస్కరించుకొని గణేష్ ఘాట్, పెన్నా బ్యారేజీ సమీపంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్లను కమిషనర్ పర్యవేక్షించారు. అన్ని ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జనానికి కావలసిన అన్ని ఏర్పాట్లను ప్రణాళిక



బద్ధంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భగత్ సింగ్ కాలనీ టిడ్కో గృహ ప్రాంగణాలను కమిషనర్ పరిశీలించారు. టిడ్కో గృహాల ప్రాంగణంలో నివాసం ఉంటున్న ప్రజలకు వసతులు, సౌకర్యాల గురించి ప్రత్యక్షంగా వారితో మాట్లాడి తెలుసుకున్నారు. గృహాలు మంజూరైన అందరూ నివాసాలలో చేరేలా చర్యలను వేగవంతం చేయాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, హౌసింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహా రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలికి చెందిన రామస్వామి వైద్యశాల అధినేత ప్రముఖ ఆర్థోపెటిక్ వైద్యులు డాక్టర్ రామస్వామి కుమారుని వివాహ రిసెప్షన్ కార్యక్రమం బుధవారం జమ్ములపాలెంలో ఉన్న కెవిఆర్ కన్వర్షన్ హాల్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి హాజరై, అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పురపాలక సంఘ పరిధిలో బాలకృష్ణ ప్రాంతాలలో తుఫాన్ హెచ్చరిక సందర్భంగా లోతట్టు ప్రాంతాలలో ఉన్న కాలువలను, డ్రైన్లను, రోడ్డులను అక్కడ ప్రజలకు అవసరమైన మంచి నీరును ఎక్కడ అంతరాయం లేకుండా ప్రజలకు ఇబ్బందులు లేకుండా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ చంద్రశేఖర్‌తో కలిసి ఆ ప్రాంతాన్ని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ పరిశీలించారు. వర్షపు నీరు ఎక్కడ ఎక్కువ నిలబడి ప్రజల రాకపోకల అంతరాయం కలిగిస్తుందో ఆ ప్రాంతాలు అన్నిటిని పరిశీలించి అక్కడ నీటిని డైవర్ట్ చేసేందుకు ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగం వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.

## 27న గౌడ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి నెల్లూరు జిల్లా లో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 450 పైగా మార్కులు సాధించిన విద్యార్థిని విద్యా ర్థులకు ఈనెల 27వ తేదీన నెల్లూరు టౌన్ హాల్ నందు ప్రతిభ పురస్కారాలు అందజేయ నున్నట్లు జిల్లా గౌడ సంఘం యువత అధ్యక్షులు తాళ్ళ రాజాగౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లా గౌడ కల్లుగీత పారిశ్రామికుల సంఘం, గౌడ సేవా సమితి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ కోసూరు గోవిందయ్య గౌడ్ ఆశయ సాధనలో భాగంగా, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు తోట ప్రభాకర్ గౌడ్, కార్యనిర్వహక అధ్యక్షులు కోసూరు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడ విద్యార్థిని, విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ప్రోత్సాహక బహుమతిగా పదవ తరగతిలో 450 పైగా మార్కులు సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి రూ. 5వేలు నగదు, క్యాలిక్యులేటర్, మెమొంటో, ప్రశంసాపత్రం, నోట్ బుక్స్, పెన్స్, తదితర మెటీరియల్ అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి గౌడ సోదరీ సోదరీమణులు, గౌడ నాయకులు, గౌడ్ సంఘీయులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## గ్రంథాలయ పితామహుడుకి ఘన నివాళులు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** గ్రంథాలయ పితామహుడైన అయ్యంకి వెంకటరమణయ్య జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. వింజమూరులోని శాఖ గ్రంథాలయంలో శాఖ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1911వ సంవత్సరంలో అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయాన్ని స్థాపించారన్నారు ఈ గ్రంథాలయం ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉన్నత స్థానాలను పొందారు. అన్నారు 1886లో మన రాష్ట్రంలో విశాఖపట్నంలో తొలిసారిగా పౌర గ్రంథాలయాన్ని స్థాపించారన్నారు. అదేవిధంగా అనేక ఉద్యమాల ఫలితంగా 1905 నాటికి 20 గ్రంథాలయాలు ఉన్నట్లు పరిశోధకులు తెలిపారు అన్నారు గ్రంథాలయాలు ప్రజల యొక్క జీవన విజ్ఞానానికి వారిలోని మేధస్సును పెంచడానికి ఉపయోగపడతాయన్నారు గ్రంథాలయాలు కేవలం విజ్ఞానాన్ని మాత్రమే కాకుండా జీవన వైవిధ్యానికి సమాజాభివృద్ధికి తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థులు ఉన్నారు.

# అంగరంగవైభవంగా అలఘునాధస్వామి మహాకుంభమేళా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అత్యంత పురాతన చరిత్రకలిగి 1247లో నిర్మించబడి 12సంవత్సరాల క్రితం జీర్ణోద్ధరణగావించి అధునాతనంగా ఆకర్షిణీయంగా పునర్నిర్మించబడిన ఆత్మకూరులోని తూర్పువీధిలో శ్రీదేవి, భూదేవిసమేత శ్రీ అలఘునాధస్వామి ఆలయంలో అత్యంత వైభవంగా, కోలాహలంగా పుష్కరమహోత్సవ మహాకుంభాభిషేకం కార్యక్రమాన్ని ఆగస్టు 5, 6, 7 తేదీల్లో నిర్వహించేలా ఆలయకమిటీ ప్రతినిధులు నిర్ణయించారు. రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంపూర్ణ సహాయసహకారాలతో ఈకార్యక్రమం తలపెట్టారు. ఆమేరకు ఏర్పాట్లలో కమిటీ ప్రతినిధులు ముమ్మరంగా ఉన్నారు. పుష్కరమహోత్సవాలకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు, జిల్లా కేంద్రసహకారబ్యాంక్ చైర్మెన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, కాంట్రాక్టర్ కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, సామాజికవేత్త బోయళ్ళ జనార్ధన్‌రెడ్డి, బెంగుళూరుకు చెందిన సోమిశెట్టి ప్రసాద్-లక్ష్మిప్రసూన దంపతులు, తిరుపతికి చెందిన డాక్టర్ పలక గుణశేఖర్-డాక్టర్ శ్రీలక్ష్మి దంపతులు, స్థానిక మహాలక్ష్మిజ్యూలర్స్ అధినేత పొన్నూరు హరికృష్ణలు పెద్దఎత్తున సహాయసహకారాలందించారని కమిటీ సభ్యులు తెలిపారు. ఆగస్టు5వతేదీ ఉదయం అనుజ్ఞగంగాయనం, గోపూజ, యాగశలప్రవేశం, విష్వక్సేన ఆరాధనం, భగవత్‌పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఆచ్చార్యాధి రుత్విక్ వరణము, పంచగవ్యప్రాశనం, వాస్తుపూజ, నవకలశస్థాపన, దేవేరులకు తిరుమంజనం, మహానివేదనం, మంగళహారతి, తీర్ధప్రసాద వినియోగం కార్యక్రమాలుంటాయని, సాయంత్రం ప్రదోషకాలపూజ, మృత్యుంగ్రహణం, అంకురార్పణ, ప్రవేశబలి, కుంభస్థాపన, అగ్నిప్రతిష్టాపన, మూలమంత్ర, హవనం, నైవేద్యం, మంగళహారతి, తీర్ధప్రసాద వితరణం కార్యక్రమాలుంటాయన్నారు. 6వతేదీ ఉదయం ప్రాత:కాలపూజ, విష్వక్సేనారాధన, భగవత్ పుణ్యాహవచనం, అధివాసం, నవకలశస్థాపన, నిత్యఆరాధన, మహాసౌరఅరుణపారాయణం, సుదర్శనహోమం, నివేదన, మంగళహారతి, తీర్ధప్రసాదవినియోగం, సాయంత్రం ప్రదోషకాలపూజ, అష్టోత్తరశతకలశాభిషేకం, ఉదకశాంతి, నిత్యఆరాధన, ఆవాహిత, హోమములు, నివేదన, మంగళహారతి, తీర్ధప్రసాదవినియోగం కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 7వతేదీ ఉదయం ప్రాత:కాలపూజ, విష్వక్సేనారాధనం, భగవత్‌పుణ్యాహవాచనం, చతుర్వింశన, కలశారాధన, ఆవాహితహోమం, భగవత్‌కైంకర్యం, పూర్ణాహుతి, కలశోధ్యాపన, ఉదయం 11.15గంటలకు కన్యాలగ్నశుభ అభిజిత్ ముహూర్తంలో శ్రీదేవి,భూదేవి సమేత శ్రీఅలఘునాధస్వామి వారికి మహాకుంభాభిషేక మహోత్సవం, కలశసంప్రోక్షణ, అష్టబంధనం, స్వర్ణబంధనం, మూలవరులకు అలంకరణ, అర్చన ఆరాధనలు, నైవేద్యం, మహామంగళహారతి, తీర్ధప్రసాదవినియోగం, వేదపండితులచే ఆశీర్వచనం జరుగుతుందని వారు వివరించారు. అనంతరం శ్రీదేవి, భూదేవిసమేత అలఘునాధస్వామి దివ్యకళ్యాణ మహోత్సవం జరుగుతుందన్నారు. సాయంత్రం 6గంటలకు దేవేరుల గ్రామోత్సవం జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భారీగా అన్నదాన కార్యక్రమం కంచిపరమేశ్వరరెడ్డిచే ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాలు శ్రీచండీ ఉపాసకులు, వాస్తు, జ్యోతిష, వైదిక ఆగమ పండితులు శ్రీ కంభలూరు మధుసూధనశర్మ, శ్రీ ఇనుపకుతిక నాగభూషణం, ఆలయ అర్చకస్వామి శ్రీ విశ్వనాథం శ్రీనివాసశర్మల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. ప్రతిరోజూ సాయంత్రం కోలాటప్రదర్శనలు, సామూహిక విష్ణుసహస్రపారాయణం, శ్రీభారతీసంగీత, నృత్య విద్యాలయం విద్యార్థులతో నృత్యప్రదర్శనలు, అన్నమాచార్యసంగీత కార్యక్రమాలు ఉంటాయని, గ్రామోత్సవంలో డిజెలు, తీన్‌మార్, కోలాటాలతో అత్యంత ఘనంగా జరుగుతాయన్నారు. వివరాలకు కె.వి.శేషారెడ్డి 94316990544 నెంబరుతో సంప్రతించాలని, హోమగుండంలో కూర్చునే దంపతులు సోమవరపు యానాదిరెడ్డి 9441148259, పెళ్ళూరు వెంకటేశ్వర్లు 9490897462, పెళ్లూరు విజయమ్మ 950533668 నెంబర్లతో సంప్రతించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

# పట్టణంలో తీవ్రంగా కోతులు, కుక్కలు, గోమాతల బెడద





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో కుక్కలు, కోతులు, గోమాతల బెడద తీవ్రంగా ఉంటూ అందరికీ ఇబ్బందికరంగా, అసౌకర్యంగా ఉంటోంది. పట్టణంలో ఎక్కడ చూసినా గుంపులుగా ఆవులు ఉంటున్నాయి. ప్రధానరహదారిపై ఎక్కడబడితే అక్కడే ఆవులు అధికంగా ఉంటూ వాహనాల ట్రాఫిక్‌కు తరచూ అంతరాయంగా ఉండడంతోపాటు పాదచారులు భయాందోళనకు గురవుతుంటారు. ద్విచక్ర వాహనాకారులు కూడా ఆవుల వలన ఇబ్బందిపడుతుంటారు. స్కూళ్ళకెళ్ళే విద్యార్థులు ఆవులను చూసి ఆందోళన చెందుతుంటారు. కొన్ని ఆవులు దుకాణాల్లో దూరి పలు వస్తువులను లాగేస్తుంటాయి. ద్విచక్రవాహనాలకు ఏదేని లగేజి తగిలించి ఏమాత్రం ఆదమరిచినా ఆవులు లాగి పడేస్తుంటాయి. అనేక వస్తువులు, కూరగాయలు, పండ్లు తదితరాలను లాగిపడేస్తుండడంతో అవి పనికిరాకుండా పోతున్నాయి. కొందరు యజమానులు ఈ ఆవులను ఇళ్ళవద్ద ఉంచకుండా వదిలేస్తున్నందున అవి పట్టణమంతా కలియదిరుగుతూ ప్రధానరహదారిపై రోడ్డుమధ్యలో తిష్టవేస్తూ ఇబ్బందికరంగా ఉంటోంది. కొలగాని సత్రం ఏరియాలో చింతచెట్లు అధికంగా ఉండగా అక్కడ అత్యధికంగా కోతులు ఉంటూ సమీపంలోని ఇళ్ళలో దూరి అనేక వస్తువులను, పండ్లు, ఇతర తినుబండారాలను ఎత్తుకెళ్ళడం, డిష్, విద్యుత్ వైర్లు చిందరవందరచేస్తుండడంతో వారంతా తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. రోడ్లపై వెళుతుండే మేకలు కూడా ట్రాఫిక్‌కు అంతరాయంగా ఉంటున్నాయి. ఆత్మకూరులో కోతులు, కుక్కల బెడదతోపాటు ఆవుల బెడద కూడా తీవ్రంగా ఉందని, అత్యంత అసౌకర్యంగా, ఆందోళనకరంగా ఉంటుందని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# శక్తియాప్ బాలికలకు అత్యంత ప్రయోజనకరం : ఎస్ఐ





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రూపొందించిన శక్తియాప్ బాలికలకు అత్యంత ప్రయోజనకరమని ఆత్మకూరు ఎస్ఐ షేక్ జిలానీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మహిమలూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు సోమవరపు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్కూల్లో 6నుండి10వతరగతి వరకు చదువుతున్న బాలికలకు ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎస్‌పి ఆదేశాలమేరకు స్థానిక డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధర్‌ల సూచనలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆ విద్యార్థినిలందరికీ శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేయించారు. అనంతరం ఎస్ఐ జిలానీ శక్తియాప్ గురించి వివరించారు. బాలికలు ఈవ్‌టీజింగ్, లైంగికవేధింపులు తదితర సమస్యలు ఎదురైనపుడు వెంటనే అప్రమత్తమై ఈయాప్ ద్వారా పోలీసులకు సమాచారమందిస్తే తక్షణ సాయం లభిస్తుందన్నారు. విద్యార్తినిలు తగు జాగ్రత్తలు పాటించాలని, క్రమశిక్షణగా ఉండాలని, అవసరసమయాల్లో తక్షణమే శక్తియాప్ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. మహిళాకానిస్టేబుల్స్ విద్యార్థినిలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ జిలానీని హెడ్మాస్టర్ భాస్కరరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి తమ విద్యార్థినిలకు అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సదస్సు ఏర్పాటుకు సహకరించిన ప్రధానోపాధ్యాయుడుకు ఎస్ఐ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్తినిలు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల ఏర్పాటుతో జిల్లా మరింత అభివృద్ధి

*(మొదటి పేజీ తరువాయి)*

సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, నుడా శాఖలు తగు వివరాలను కలెక్టర్‌కు తెలియజేశారు. పెండింగ్ అప్లికేషన్ ఎక్కువగా ఉన్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మరియు లీగల్ మెట్రాలజీ శాఖలు వాటిని మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మెగా ప్రాజెక్టుల ద్వారా 13599 మందికి, పెద్ద పరిశ్రమల ద్వారా 5557 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. వరల్డ్ బ్యాంక్ సపోర్ట్ చేస్తున్న ర్యాంపు కార్యక్రమాన్ని జిల్లాలో విస్తృత స్థాయిలో చేపట్టాలన్నారు. దానికి సంబంధించిన వర్క్ షాపులు ఎప్పటికప్పుడు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. బిజినెస్ రీఫాం యాక్షన్ ప్లాన్ కింద రిఫార్మ్స్ మంజూరు అయిన 3366 మందికి గాను 3227 మందికి రీ ఫాన్స్ పూర్తి చేయడం జరిగిందన్నారు. రీఫామ్స్ విషయంలో కమర్షియల్ టాక్స్ మరియు లేబర్ డిపార్ట్మెంట్ లీగల్ మెట్రాలజీ శాఖలు త్వరితగతిన పనులు పూర్తి చేయాలి అన్నారు. అనంతరం జాసన్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్, ఉత్కర్ష అల్యూమినియం దాతునిగాం లిమిటెడ్, క్రిబ్కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ తదితర కంపెనీలు ఏర్పాటుకు సంబంధించి పురోగతిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైమ్మినిస్టర్ ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ కింద జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో 76 దరఖాస్తులను ఫిజికల్‌గా గ్రౌండ్ చేయడం జరిగిందని, అదేవిధంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు తరఫున 19 దరఖాస్తులను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామును వేగవంతం చేయాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. పరిశ్రమలకు అవసరమైన అన్ని వసతులు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన సూచించారు. ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ కూడా మంజూరు చేయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం మారుతి ప్రసాద్, ఏపీఐఐసీ జెడ్. ఎం శివకుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారులు పావని, అనూష, వంశీకృష్ణ, జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ మెంబర్ వి.భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి : డీఎస్పీ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్ సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు గురువారం ఆత్మకూరు పట్టణంలోని గాయత్రి ఆంగ్లమాధ్యమపాఠశాలలో సమాజంలో జరుగుతున్న అనైతిక కార్యకలాపాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సత్వర సహాయం పొందడం, చట్టపరంగా చర్యలు తదితర అంశాల గురించి డిఎస్‌పి వివరించి అవగాహన కల్పించారు. విద్యార్తినిలకు ఏదేని ఇబ్బంది, అసౌకర్యం కలిగినపుడు, ఈవ్‌టీజింగ్, ఇతరత్రా వేధింపులు కలిగిన సమయంలో వెంటనే అప్రమత్తమై సమీప పోలీసులకు సమాచారమివ్వాలని, అందుకు ప్రత్యేక యాప్‌కూడా ఉందని, వినియోగించుకోవాలని ఆయన కోరారు. సిఐ గంగాధర్ మాట్లాడుతూ.. విద్యార్థినిలు ఏదేని అనైతిక పరిణామాలు ఎదురైనపుడు స్వీయరక్షణకోసం అప్రమత్తంగా ఉండాలని, పోలీసులకు యాప్‌ద్వారా సమాచారమందించి సాయం పొందాలని కోరారు. శ్రద్ధాసక్తులతో చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కోటేశ్వరరెడ్డి, ప్రిన్సిపాల్ పద్మప్రియ, సిబ్బంది, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# రామవరప్పాడు పంచాయతీ అవినీతిపై డీఎల్‌పీఓ విచారణ

**జలదంకి, మేజర్‌న్యూస్ :** రామవరప్పాడు పంచాయతీ పంచాయతీ కార్యదర్శి రాజ్యలక్ష్మి, సర్పంచ్ ఉన్నం సరస్వతీలు అభివృద్ధి పనులు చేయకుండారు. 12 లక్షల నిధులను సర్పంచ్ భర్తను మళ్లించి డ్రా చేసుకున్నారన్న ఆరోపణపై కావలి డిఎల్‌పిఓ వెంకటరమణ గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బహిరంగ విచారణ చేపట్టారు. పంచాయతీలో వివిధ ఖర్చులతో నగదు దుర్వినియోగం జరిగిందని. గ్రామంలో ఇటువంటి అభివృద్ధి పనులు చేయకుండా పంచాయతీ తీర్మానాలు లేకుండా 12 లక్షలు డ్రా చేసుకున్నారని ఇటీవల గ్రామస్తులు జిల్లా కలెక్టరేట్లో జరిగే పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తుల మధ్య డిఎల్‌పిఓ విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సహకార చట్టం ద్వారా తీసుకున్న పలు ఖర్చులపై వివరణ ఇవ్వాలని కార్యదర్శిని కోరారు. అభివృద్ధి పనులు చేయలేదని, పనులు చేపట్టిన రికార్డులు ఎందుకు నమోదు చేశారని దీనిని రుజు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. పనులు చేయకుండా పంచాయతీ నిధులను సర్పంచ్ భర్త రవి అకౌంట్‌కు ఎందుకు మళ్లించారని సమాధానం చెప్పాలని అడిగారు. అలాగే పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ఇచ్చినట్లు నమోదు గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు



చేయకుండా చేసినట్టు చూపడం అభివృద్ధి పనులు చేయకుండా చేసినట్టు చూపడం తదితరాలపై నిధులు దుర్వినియోగం చేశారు. ఆధారాలు అందజేశారు. సర్పంచ్ భర్త అకౌంట్లోకి వివిధ దపాలుగా నగదు డ్రా చేసిన రసీదులు గ్రామస్తులు అందించారు. ఈ సందర్భంగా కావలి డిఎల్‌పీఓ వెంకటరమణ మాట్లాడుతూ.. పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు చేసిన ఆరోపణలు పై పూర్తిస్థాయిలో రికార్డులు పరిశీలించి ఉన్నతాధికారులు నివేదికలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కందమూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలంలోని కందమూరు గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యలు లేని నియోజకవర్గంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా గ్రామాలలో రెవెన్యూ సమస్యలకు పరిష్కార మార్గం చూపడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు ఏవైనా సమస్యలకు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో అధికారులకు తెలియజేస్తే వెంటనే పరిష్కార మార్గం ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో రూరల్ మండల తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయ్ కుమార్ యాదవ్, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ మండల ఇన్‌చార్జ్ వేమిరెడ్డి సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెరుకూరు అరుణమ్మ, గ్రామ ఉప సర్పంచ్ మధు, జడ్పీ కో- ఆప్షన్ నెంబర్ అల్లాబక్షు, టిడిపి నాయకులు చెరుకూరు చిన్న పెంచల నాయుడు, చెరుకూరు సింహాద్రి, పెద్ద పెంచలనాయుడు, ఈశ్వరయ్య, వెంకటేశ్వర్లు నాయుడు, గాడిపూడి శ్రీనివాసులు నాయుడు, చైతన్య, ముని కార్తిక్, లోకేష్, సుబ్బనాయుడు, మహేష్, డిప్యూటీ తాసిల్దార్ నాసర్, రిసర్వే డి.టి. మాధవి, వీఆర్వో మునిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కంచి ఆర్థికసాయం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల మృతిచెందిన 3 కుటుంబాల వారికి గురువారం నిత్యాన్నదాత, శ్రీసాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్ కంచిపరమేశ్వరరెడ్డి 10వేల రూపాయలవంతున 30వేల రూపాయలను అందజేశారు. ఆయన ఆయా కుటుంబాలవద్దకు వెళ్ళి పరామర్శించి తమవంతుగా 10వేలరూపాయలవంతున ఆర్థికసాయ మందించారు. రెండేళ్ళక్రితం ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ఔట్ పేషెంట్లు, వారి సహాయకులు, ఇన్‌పేషెంట్ల సహాయకులు దాదాపు ఆరేడు వందల మందికి ప్రతినిత్యంత ఉచితంగా అత్యంత రుచికరమైన భోజనాన్ని సమకూరుస్తున్న పరమేశ్వరరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఆజన్మాంతం నిర్విరామంగా కొనసాగిస్తామని ప్రకటించి అందుకుగాను హాస్పిటల్ ప్రాంగణంలో దాదాపు 65లక్షల రూపాయలతో భవనం కూడా స్వంతనిధులతో నిర్మించారు. దాంతోపాటు ఆయన సామాజికసేవా కార్యక్రమాలు తమ స్వంత గడ్డపై అందించాలని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరు మృతిచెందినా ఆ కుటుంబానికి 10వేలరూపాయలవంతున స్వంత నిధులు అందించేలా గత 13నెలలక్రితం ప్రారంభించి కొనసాగి స్తున్నారు. ఆయన స్వంత నిధులతోనే ఒక కైలాసరథయాత్రావాహనాన్ని, నాలుగు శవశీతలపేటికలను కూడా సమకూర్చారు. నిత్యం జనాలు ఇబ్బందిపడుతున్న దృష్ట్యా ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ బస్టాండు వద్ద, నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై నెల్లూరుపాళెం కూడలి వద్ద తాగునీటి సరఫరా కేంద్రాలను ఏర్పాటు చేశారు. తాజాగా ఇటీవల మృతిచెందిన 5వవార్డు పరిధిలోని



చినకాలేషాకుటుంబాన్ని, 18వవార్డుపరిధిలోని రాగి సుబ్బమ్మకుటుంబాన్ని, 23వవార్డు పరిధిలోని మాముడూరు హజరత్తయ్యకుటుంబాన్ని, కంచి పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయాన్ని అందజేశారు. కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజిక సేవలు అమోఘం, అత్యంత ప్రయోజనకరం, అభినందనీయం అని సర్వత్రా కొనియాడారు. ఆర్థికసాయమందుకున్న మృతుల కుటుంబాల వారు పరమేశ్వరెడ్డి సేవానిరతిని కొనియాడి ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ఆయా ప్రాంతాల ప్రముఖులు, ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, అచ్చోలు నారశింహారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాలుర వసతి గృహం తనిఖీ : శోభారాణి

**చేజర్ల, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన చేజర్ల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహాన్ని గురువారం జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కే.శోభారాణి తనిఖీ చేశారు. హాస్టల్లో జరుగుతున్న మరమ్మత్తులను, విద్యార్థులు వసతి సౌకర్యాలను పరిశీలించి మరమ్మతులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. పేద విద్యార్థులందరూ వసతి గృహంలో వసతి పొందాలన్నారు. కార్యక్రమంలో పొదలకూరు సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి సిహెచ్ సుధామణి, వసతి గృహ సంక్షేమ అధికారి ఎం.సుధాకర్ తదితరులు ఉన్నారు.

# ఆగస్టు 7 వరకు కాకాణికి రిమాండ్

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం పోలీస్ స్టేషన్ పరిధిలోని తాసిల్దార్ కార్యాలయంలో మోసం, దగా, కుట్రలతో ఎలక్ట్రానిక్ డాక్యుమెంట్‌లో తహసిల్దార్ సిగ్నేచర్ల ఫోర్జరీ. తదితర నేరాలకు పాల్పడి కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమి రికార్డులను తారుమారు చేసి వాటిని స్వాధీనం చేసుకున్నారని నమోదైన కేసులో 14వ నిందితుడైన మాజీ మంత్రి వైసీపీ నాయకులు కాకాని గోవర్ధన్ రెడ్డిని ఆగస్టు 7 వరకు జ్యుడీషియల్ రిమాండ్ తరలిస్తూ నెల్లూరు రెండవ అదనపు మెజిస్ట్రేట్ ఎల్.శారద రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తొలుత జిల్లా జైలులో ఉన్న కాకాని గోవర్ధన్ రెడ్డిని గుంటూరు సిఐడి పోలీసులు వర్చువల్ విధానం ద్వారా కోర్టులో హాజరు పరిచారు. దీనిపై రెండవ అదనపు మెజిస్ట్రేట్‌పై మేరకు ఉత్తర్వులు జారీచేశారు. కాకాణికి బెయిల్ మంజూరు చేయాలని వారి న్యాయవాదులు కోర్టును అభ్యర్థించారు.

## వైసీపీ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి అధ్యక్షతన చింతారెడ్డిపాళెంలోని ఆనం విజయకుమార్ రెడ్డి కార్యాలయం నందు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బాబు షూరిటీ మోసం గ్యారెంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో (క్యూ ఆర్‌కోడ్ పోస్టర్)ను నెల్లూరు రూరల్ నియోజకవర్గ, నెల్లూరు రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'పీ4 సర్వే' వార్డు సభల ద్వారా లబ్ధిదారులను గుర్తించండి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్యంతో రూపొందించిన పి4 కార్యక్రమం ద్వారా అత్యంత నిరుపేదలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పి4 సర్వే వార్డు సభల ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని లబ్ధిదారులను గుర్తించాలని వార్డు సచివాలయ ఎడ్యుకేషన్ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 54 డివిజన్లలో పి4 సర్వే వార్డు సభల నిర్వహణపై ప్రత్యేక ట్రైనింగ్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం నిర్వహించారు. వార్డు సభల ద్వారా ప్రజల ఆర్థిక స్థితి, మౌలిక సదుపాయాలు, తదితర వివరాలను పునః పరిశీలించి ఆన్లైన్ చేయించాలని సూచించారు. బంగారు కుటుంబం అర్హత కలిగి ఇప్పటి వరకు నమోదు చేయించుకొని వారు స్థానిక సచివాలయాలలో (సభ)ల ద్వారా దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనర్హులను తొలగించి అర్హులైన వారిని గుర్తించాలని, అర్హులైన లబ్ధిదారులకు దాతల నుంచి ఆర్థికంగా చేయూతను అందించాలని కమిషనర్ సూచించారు. పి4 వార్డు సభలను స్థానిక డివిజను ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులను సమన్వయం చేసుకొని విజయవంతం చేయాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మాధురి, స్వర్ణాంధ్ర విజన్ సిటీ, రూరల్ సభ్యులు, సచివాలయ ఎడ్యుకేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# అపద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం

## రీకాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** అధికారంలోకి వచ్చేందుకు వందల సంఖ్యలో హామిలు ఇచ్చిప్రస్తుతం ఆ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించేం దుకు అందరం కలిసి కట్టుగా పోరాడాలని ప్రజలకు క్షేత్ర స్థాయిలో వివరించాలని వైఎస్సార్సీపీ నాయకులు ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరిలోని శోభా కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చంద్రబాబు మెనిఫెస్టోను గుర్తు రీకాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చేందుకు జగన్ మోహన్ రెడ్డి కంటే అధికంగా సంక్షేమాన్ని అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రస్తుతం హామిల అమలు చేయకుండా ప్రశ్నించిన నాయకులపై అక్రమంగా కేసులు పెడుతూ రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించిన వాలంటీర్లకు రూ.10వేలు ఇస్తామని చెప్పి ఆశపెట్టిన చంద్రబాబునాయుడు అధికారం లోకి వచ్చాక వారిని ఉద్యోగాల నుంచి తొలగించారని, వారి ఉసురు తప్పక ఈ ప్రభుత్వానికి తగులుతుందన్నారు. అలాగే మహిళలకు రాష్ట్రంలో ఎక్కడి కైనా ఉచిత బస్సు అంటూ హామిలిచ్చి ప్రస్తుతం జిల్లా వరకే అంటున్నారని, అదేవిధంగా ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటే సాక్షాత్తు మంత్రి అచ్చెన్న నాయుడు రాష్ట్రాన్ని అమ్మాలి అన్నట్లుగా మాట్లాడుతున్నారని, ఇవన్ని ప్రజలు గమనించాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేందుకు బిజెపి, జనసేన, టీడీపీ కూటమిగా ఏర్పడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీద ఎన్నికలకు వచ్చారని, వీరందరిని జగన్ ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. గతంలో వారు మెనిఫెస్టో ప్రకటన సమయంలో కూడా బిజెపి నాయకులు దానిని ముట్టుకోలేదని, ఇవి అబద్ధపు హామిలన్న విషయం వారికి అప్పుడే తెలుసు నన్నారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంఅమలు కావడం లేదన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి వివరించేందుకు ఈ రికాలింగ్ చంద్రబాబు మెనిఫెస్టో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలన్నింటిని నెరవేర్చేలా ప్రజలతో కలిసి వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలందరూ సమిష్టిగా పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ స్టేట్ నాయకులు అలీ అహ్మద్, కొండ రాజా జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దేగ వంశీ కలిగిరి వింజమూరు వరికుంటపాడు దుత్తలూరు కన్వీనర్లు కాటం రవీంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, తిరుపతి నాయుడు, వాసుదేవ రెడ్డి గానుగపెంట శ్రీనివాసులు రెడ్డి, ముత్తుజా హుసైన్, సలీం,, అక్కి భాస్కర్ రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, అక్కుల్ రెడ్డి, గడియాల్చి ఎసదాన్ని, ఉప్పుటూరి శ్రీనివాసులు, రియాజ్, దస్తగిరి అహమ్మద్, అశోక్ కుమార్, సామ్రాట్, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార దిశగా సుపరిపాలనలో తొలిఅడుగు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం దిశగా సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమం వింజమూరు పట్టణంలోని గంగ మిట్ట ప్రాంతంలోజరిగింది. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి, సుపరి పాలనలో తొలిఅడుగు, కరపత్రాలను పంపిణీ చేస్తూ, ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతూ, ముందుకు నడిచారు. గ్రామంలోని మౌలిక వసతులు, వ్యక్తిగత సమస్యలు, కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, అధికారులతో మాట్లాడి, సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. తల్లికి వందనం అందిన విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చ టించారు. ప్రభుత్వం తీరు ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు. తల్లిదం డ్రులకు నూతన విద్యా విధానంపై తెలియజేయాలన్నారు. కూటమి ప్రభు త్వంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ప్రజలు సంతో షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసా రెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన,సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, వనిపెంట సుబ్బారెడ్డి, మంచాల శ్రీనివాసులు నాయుడు, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, చల్లా శ్రీనివాసులు యాదవ్, ముంతా శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, ఏగినేని శ్రీనివా సులు నాయుడు, పాములపాటి మాల్యాద్రి, కె.శ్రీనివాసులు నాయుడు, షేక్ మహబూబ్ బాషా, తిరుపతి ఆచారి, భాషిం ఎరుకల నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు దొరస్వామి నాయుడు, జనసేన అధ్యక్షులు బండారు సత్యనారాయణ, బీజేపీ అధ్యక్షులు దేగ మధు యాదవ్, షేక్ ఇమ్రాన్, ఎస్కే బాదుల్లా, బూత్ కన్వీనర్ కృష్ణ, కాటం ప్రసన్నకుమార్, దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి, గున్నం శ్రీనివాసులురెడ్డి, క్లస్టర్, యూనిట్, ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్‌లో, మండలం, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని డివిజన్లకు తాగునీరు సరఫరా అయ్యేలా పర్యవేక్షించండి

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో క్రమం తప్ప కుండా తాగునీరు సరఫరా అయ్యేలా పర్యవేక్షిం చాలని, తాగునీటి కుళాయి పన్నులను విధిగా వసూలు చేయాలని సచివాలయ కార్యదర్శులను కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాం తపు సమీక్షలో భాగంగా ఇంజనీరింగ్, హౌసింగ్, టిడ్కో విభాగాలతో కార్పొరేషన్ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావే శాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్క అమెని టీస్ కార్యదర్శి ఉదయం 6 గంటలకు క్షేత్ర స్థాయిలో ఉండి ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకుల ద్వారా జరిగే తాగునీటి సరఫరాను పర్యవేక్షిం చాలని సూచించారు. సచివాలయ పరిధిలోని తాగునీటి కుళాయి కనెక్షన్లు, విద్యుత్ వీధి దీపాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనధికార కుళాయిలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, పబ్లిక్ హెల్త్ విభాగం ఎస్ఈ మోహన్ రావు, మెగా కంపెనీ ప్రతినిధులు, నగరపాలక సంస్థ ఈఈ రహంతు జానీ, శేషగిరిరావు, అనిల్, గిరి ధర్, డిఈలు రఘు రామ్, ప్రసాద్, హౌసింగ్ విభాగాల ఈఈలు, ఏఈలు, వార్డు సచివాలయ అమెని టీస్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583


## నేడు గృహ నిర్మాణ శాఖామంత్రి కొలుసు రాక



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వింజమూరు గంగ మిట్ట యాదవ బజార్ ప్రాంతం నందు జరిగే సుపరిపాలన తొలి అడుగు కార్యక్ర మానికి రాష్ట్ర గృహ నిర్మాణ పబ్లిక్ రిలేషన్స్ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మరియు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌లు హాజరుకానున్నారని తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి తెలియజేశారు కావున మండలంలోని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## బాల చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ సమీపంలో వెలసి ఉన్న శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ.. అమావాస్య సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడతాయని, బాల చౌడేశ్వరి అమ్మవారికి అభిషేకం నిర్వహించి, ప్రత్యేకంగా మహిళలు, దంపతులు పాల్గొని అమ్మవారికి పంచామృతంతో, పసుపుతో అభిషేకం, నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి, సాయంత్రం భజన కార్యక్రమాలు, ఉంటాయని అనంతరం ఏకాంత సేవతో ముగుస్తుందని ఆయన ఈ కార్యక్రమంలో మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ గ్రామ పెద్దలు కోరారు.

## మోర్ల రాములు కుటుంబానికి పరామర్శ

**కావలి, మేజర్‌న్యూస్ :** రూరల్ మండలం సర్వేపాలెంలో వైఎస్ఆర్సిపి నాయకులు మోర్ల రాములు ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అల్లిగుంటపాలెంలోని వారి గృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.